కర్నూలు | నంద్యాల
వార్త
2 డిసెంబర్ , 2023 శనివారం పేజీలు 4


## తప్పులు లేని ఓటర్ల జాబితా ఇవ్వాలి..

2లో

: ఈఆర్వోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, డిసెంబరు 01, ప్రభాతవార్త :**
తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించడానికి కృషి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి... ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా... ముసాయిదా ప్రచురణ నుంచి నేటివరకు పెండింగ్ లో ఉన్న ఫారమ్‌లు, 18-19 యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు పెండింగ్, ఎపిక్ కార్డుల జనరేషన్ పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల జాబితా పై మీడియా లో వచ్చిన అంశాలలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ... ముసాయిదా ఓటర్ల జాబితాను వందశాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఈ అంశంలో ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. డిసెంబర్ 2, 3 తేదీలలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బిఎల్వోలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉండేలా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన వివరిస్తూ ఫార్మ్స్ డిస్పోజల్ కు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.. 18-19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని, మీడియాలో వచ్చిన వార్తలకు సంబంధించి నివేదికలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి నోడల్ అధికారులు ....

## ప్రజాక్షేత్రంలో..
## ఇండిపెండెంట్‌గానే తేల్చుకుందాం

- తిక్కారెడ్డికి బాలనాగిరెడ్డి సవాల్

**రచ్చుమర్రి(మంత్రాలయం), డిసెంబర్ 1, ప్రభాతవార్త:**
రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లోని ప్రజాక్షేత్రంలో ఇండిపెండెంట్‌గానే తేల్చుకుందామని ఎంఎల్ఏ బాలనాగారెడ్డి టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో నిర్వహించిన వైనీడ్ ్స ఏపికి జగన్‌అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. టిడిపి పార్టీ కాకుండా ఇండిపెండెంట్‌గా పోటీచెయ్, నేనుకూడా వైసిపి పార్టీ కాకుండా ఇండిపెండెంట్‌గానే పోటీచేస్తా ప్రజాక్షేత్రంలో నువ్వానేనా తేల్చుకుందామన్నారు. వరుసగా రెండుమార్లు నా చేతిలో ఓడిపోయావ్ మరోమారు ఓడిపోవడానికి సిద ్ధంగా ఉండాలని తిక్కారెడ్డికి సెలవిచ్చారు. నియోజకవర్గ ప్రజలఆశీసు ్సలు ఉన్నంత వరకు నేనే ఎంఎల్ఏగా ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. రెండు సచివాలయ పరిధిలో లబ్దిదారులకు అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సుమారు రూ.37 కోట్లు గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల రూపంలో వెచ్చించినట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌ను ఎంఎల్ఏగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంచార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ మణిమంజరి, ఈఓఆర్‌డి ప్రభావతి, సిఐ శ్రీనివాసులు, నాయకులు వెంకోబ, రోగప్ప, రవిరెడ్డి, నారాయణ, న్యాయవాది విజయ్ కుమార్, పెద్దయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# కుల గణన.. పెత్తందారుల వేదన..!

- కుల గణనతో అందరి గుట్టు రట్టు..
- చరిత్రలో నూతన అధ్యాయం ఈ గణన ప్రక్రియ..
- ప్రభుత్వ సాహసోపేత నిర్ణయం..
- బహుజనుల జీవితాలకు వెలుగు..
- పూలే, అంబేద్కర్‌ల కల నెరవేరేనా..?
- ఎన్నికల నాటికి కుల గణన సిద్ధం చేసేందుకు కసరత్తు..

**కోసిగి, ప్రభాతవార్త :**



"రాష్ట్రంలో కుల గణనతో అందరి గుట్టు బయట పడుతోంది.. ప్రభుత్వం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం వల్ల బడుగు, బలహీన వర్గాలకు మరింత ప్రయోజనం చేకూరుతోంది.. అనేక సంవత్సరాలుగా కుల గణనను అడ్డుకుంటున్న వారికి చెంపపెట్టుగా మారుతుందని చెప్పవచ్చు"..



**ప్రధాన కులాలు..ఉపకులాలు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 153 బీసీ కులాలు వాటికి అనుబంధంగా మరో 145 ఉప కులాలు మొత్తం 298 కులాలు ఉన్నట్లు జనాభా లెక్కల ద్వారా తెలుస్తోంది.. దేశ, రాష్ట్ర ప్రగతిలో వీరిది అగ్రభాగం.. అయితే వీరికి దక్కే ఫలాలు మాత్రం 20 శాతమే.. అంటే జనాభాలో 80 శాతంగా ఉన్న బహుజనులకు 20 శాతం, 20 శాతం ఉన్న పెత్తందారి వర్గానికి 80 శాతం లబ్ది చేకూరుతోంది.. అందువల్లే దేశంలో తారతమ్యాలు పెరిగిపోయి వర్గ పోరుకు దారి తీసి దరిద్ర దేశంగా మారిపోయింది.. ఈ కులాలకు సంపూర్ణ న్యాయం జరగాలంటే కుల గణన ఆవశ్యం. దానివల్లే స్వాలంబన సాధ్యం.. మన దేశం విభిన్న మతాలు, కులాలు, జాతులు, భాషలతో నిండి ఉన్నది.. ఒక్కొక్క కులానిది ఒక్కొక్క భిన్నమైన సంప్రదాయం.. ఒక కులం వేరొక కులంతో కలవదు.. ఒక్కొ కులం ఒక్కొ ప్రాంతంలో ప్రాబల్యం కలిగి ఉంటుంది.. ఒక్కొ కులం జనాభా అధికం, ఒక్కొ కులం జనాభా స్వల్పంగా కలిగి ఉంటాయి.. అందువల్ల వారి వారి కులాల జనాభా నిష్పత్తి తెలియని కారణంగా కొన్ని కులాలు అడుగున బడ్డాయి.. అంతేకాకుండా ఎన్నో కులాలు ఉపకులాలకు ఇంతవరకు చట్ట సభలలో ప్రాతినిత్యం లేదు అనేది నిష్టుర సత్యం.. ఉదాహరణకు గంగపుత్ర జాతికి సంబందించి 14 ఉపకులాలు ఉన్నాయి.. వాటిలో కేవలం 6 కులాలకు మాత్రమే ప్రాతినిత్యం ఉన్నట్లు తెలుస్తోంది.. మిగిలిన 8 కులాలకు ఎటువంటి గుర్తింపు లేని పరిస్థితి.. ఇలా తక్కువ జనాభా కలిగిన కులాల జనాభా లెక్కలు ప్రభుత్వం దగ్గర లేకపోవడం వల్ల, ఇటు సంక్షేమం అభివృద్ధి, అటు రాజకీయ ప్రయోజనాలు పొందలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు..

2లో

## తగ్గిపోతున్న భూగర్భజలాలు.. ఎండుతున్న పంటలు..!



**కొత్తపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:**
ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురువక పోవడంతో బోరు బావులలో భూగర్భజలాలు తగ్గిపోయి రబీసాగులో రైతులు పడుతున్న భాధలు వర్ణణాతీతం. ఎంతో ఆశతో లక్షలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు నీటి తడులు అందక పంటలు ఎండిపోతున్నాయి. కొంత మంది రైతులు భూగర్భజలాలు తగ్గడంతో విత్తనాలు వేసుకోకుండా బీడు పెట్టుకున్నారు. సాగు చేసిన పంటలు కాపు పూత దశలలో నీటి తడి అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో బోరు బావులు కింద వేల ఎకరాల్లో వినుము, కంది, మొక్కజొన్న, పొగాకు తదితర పంటలు సాగు చేశారు. ప డిసెంబర్ మాసంలోనే బోరు బావులలలో నీరు అడుగంటడంతో పంటలకు నీరు అంధించలేని పరిస్థితి నెలకొందని గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రబీ సాగు గణనీయంగా తగ్గిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## జిల్లాను హెచ్‌ఐవి రహితంగా చేస్తామని ప్రతిజ్ఞ



**కర్నూలు అర్బన్, డిసెంబరు 1, ప్రభాతవార్తః**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ కర్నూలు జిల్లా వారు ప్రపంచ ఎయిడ్స్ దినం 2023 సందర ్భంగా కర్నూలు డిఎంఅండ ్హెచ్ఓ రామగిడ్డయ్య, మేయర్ బి వై రామయ్య, హెల్త్ అర్గనైజేషన్ విద్యార్థులు, మహిళలు రాజ్‌విహార్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పాటు చేసి హెచ్ఐవి పెషెంట్లకు మనోధైర్యానిస్తు హెచ్ఐవిని రాకుండా ప్రతిఒక్కరు పాటుపడతామని హెచ్ఐవి రహిత జిల్లాను ఏర్పాటు చేస్తామని బి వై రామయ్య అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మెడికల్ కళాశాల మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా.రామగిడ్డయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరు హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల పట్ల వివక్షత, చిన్నచూపు లేకుండా సమాజంలో కలిసి జీవించాలన్నారు. క్షయ వ్యాధి సంబంధం గురించి, సుఖవ్యాధులు, చికిత్స గురించి కండోమ్ యొక్క ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. చెడు అలవాట్లకు బానిసలు కారాదని హెచ్చరించారు. ఆర్ఆర్‌సి ప్రొగ్రామ్‌లో క్విజ్ రిల్మేకింగ్ మారథాన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, షీల్డ్ ఇవ్వడం జరిగింది. కార్య క్రమంలో ఎడిఎంఅండ్‌హెచ్ఓ డా.భాస్కర్, డా.వెంకటరమణ, డా.మల్లిఖార్జునరెడ్డి, అలీ హైదర్ డిపిఎం, కళాశాల లెక్షరర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి టిక్కెట్‌ల నిర్ణయానికి.. ఇంకా టైముంది..!

- సుబ్బారెడ్డి ఎవరో నాకు తెలియదంటూ సంచలన ప్రకటన
- కెయి ప్రతాప్ వెంట తిరుగాడన్నది మాత్రమే నాకు తెలుసు
- ప్రతాప్ రాజకీయాలకు దూరమయ్యారు... నేను రిటైర్డ్ అయ్యాను
- అనుమతితోనే ఇన్‌చార్జి మార్చారన్న దానిపై కెయి మాట దాటవేత
- రాజకీయాలనుంచి రిటైర్డ్ అయ్యా... నేనేం మాట్లాడతానంటూ ఛలోక్తి
- ఆలూరులో మంత్రి గుమ్మనూరుకు సరైన అభ్యర్థి కోసం కసరత్తులు
- సామాజిక సమీకరణాలే టార్గెట్‌గా బిసికి బిసినే ఉండాలని పాచికలు
- జగన్‌ను దించడమే టార్గెట్... టిక్కెట్లను తేల్చేందుకు చాలా టైముంది
- ఆయన ఆజ్ఞకావాలి... ఏదైనా మాట్లాడేందుకు నాకు పరిమితివుంటుంది

... డోన్‌లో ఉత్కంఠలేపిన కెయి పర్యటన





**డోన్, డిసెంబరు 1, ప్రభాతవార్త**
**సుబ్బారెడ్డి వెవరో నాకు తెలియదు..:**
ప్రస్తుత టిడిపి ఇన్‌ఆర్జి సుబ్బారెడ్డి ఎవరో తనకు తెలియదని కెయి అన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కెయి ప్రతాప్ వెంట సుబ్బారెడ్డి తిరుగుతున్నాడని మాత్రమే తెలుసన్నారు. కెయి ప్రతాప్ ప్రస్తుతం రాజకీయాలనుంచి దూరమయ్యారని ఆయన నిర్ణయంతో ఇప్పుడు ఏమీ అవసరం లేదని చెప్పారు. తానుకూడా రాజకీయాలనుంచి రిటైర్డ్ అయ్యానని తానేమి మాట్లాడగలనంటూ నవ్వుతూ కెయి ఛలోక్తులు విసిరారు. పక్కనేవున్న కెయి సతీమణి పద్మావతి జోక్యం చేసుకుంటూ కెయి ప్రభాకర్ డోన్‌లో పోటీచేస్తారని టిక్కెట్ రాకుంటే ఇండిపెండెంట్‌గానైనా పోటీలో ఉంటారని ఆ తర్వాత పార్టీ మారతారని ఎంతమంది పార్టీలు మారడం లేదంటూ చెప్పుకొచ్చారు. ఇందుకు వెంటనే స్పందించిన కెయి క్రిష్ణమూర్తి నీకు రాజకీయాలు తెలుసా అంటూ తనకేమీ రాజకీయాలు తెలియవని ఏదో మాట్లాడుతుందంటూ సమాధానమిచ్చారు.

2లో

డోన్ నియోజకవర్గ టిడిపి రాజకీయం ఎన్నికలకు ఇంకా నాలుగు నెలలకు మించి ఉండగా తీవ్ర రసకందాయంలో పడ్డట్టైంది. టిడిపి టిక్కెట్ వ్యవహారం రోజురోజుకు మరింత జఠిలంగా మారిపోతుంది. నిన్నమొన్నటిదాకా మాజీ ఎంఎల్‌సి కెయి ప్రభాకర్ ఇన్‌చార్జి సుబ్బారెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడంతో పాటు డోన్‌లో కెయి కుటుంబం పోటీచేస్తుందని బహిరంగసభ వేదికపైనుంచి మాట్లాడి దేశం శిభిరంలో వేడిపుట్టించారు. అది జరిగి వారంరోజులు తిరక్కముందే కెయి కుటుంబ పెద్దదిక్కు అయిన మాజీ డిప్యూటీ సిఎం కెయి క్రిష్ణమూర్తి సైతం టిక్కెట్‌ల వ్యవహారం తేల్చేందుకు ఇంకా చాలా టైముందంటూ ప్రస్తుత ఇన్‌చార్జి సుబ్బారెడ్డి ఎవ్వరోకూడా తనకు తెలియదని చేసిన ప్రకటన టిడిపి శ్రేణులతోపాటు రాజకీయవర్గాల్లోనూ తీవ్ర సంచలనం రేపింది. అంతేగాకుండా మరో ఆసక్తికరమైన విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు. మంత్రి గుమ్మనూరు జయరాంకు అదే సామాజికవర్గంనుంచి పోటీఉంచేలా సరైన అభ్యర్థికోసం కసరత్తులు చేస్తున్నామనికూడా చెప్పారు. దీంతో ఇప్పటికే ఆలూరు టిడిపి టిక్కెట్ తనకే ఖరారైందని భావిస్తున్న కోట్ల సుజాతమ్మ వ్యవహారం మళ్ళీ చిక్కుల్లో పడ్డట్టైంది.

## "చింతలాయపల్లెలో చిగురిస్తున్న.. అభివృద్ధి ..!"

- 'రూ.3.50కోట్ల నిధులతో పూర్తి చేసుకున్న పలు అభివృద్ధి పనులు
- సంక్షేమ పథకాలతో గ్రామ ప్రజలకు రూ.10కోట్లు లబ్ది
- అభివృద్ధే ప్రధాన అజెండాగా పనిచేస్తున్న అంబటి గుర్విరెడ్డి

2లో





**కొలిమిగుండ్ల, డిసెంబరు 1, ప్రభాతవార్త**
అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన చింతలాయపల్లె గ్రామంలో ఇటీవల అభివృద్ధి చిగురిస్తోంది. వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి తనదైన శైలిలో అభివృద్ధి పనులను చేపడుతూ, గ్రామాన్ని అన్నిరంగాల్లో ఆగ్రగామిగా నిలపడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఇటీవల కాలంలోనే చింతలాయపల్లె గ్రామంలో రూ.3.50కోట్లు నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టారు. వైసీపీ మండల కన్వీనర్, గ్రామ వైసీపీ నాయకులు అంబటి గుర్విరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధే ప్రధాన అజెండాగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీస్వామిఅమ్మవార్లకు.. ఊయలసేవ..!



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్01, ప్రభాతవార్త**
లోక కలా ్యణం కోసం దేవస్థానం శుక్రవారం నాడు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించు కోని శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్ప లంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

# శ్రీశైలంలో.. హోరెత్తుతున్న.. రాజకీయ ఎత్తుగడలు..!

- ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నేతల సన్నదం
- వైసిపి, టిడిపి పార్టీలలో పోటాపోటీగా చేరికలు..!
- నువ్వా నేనా అంటూ పోటీపడుతున్న అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు
- ఎత్తులకు పైఎత్తులుగా రాజకీయాలు
- అధికారంలో అసంతృప్తి ప్రతిపక్ష పార్టీలో అధికారం
- నియోజకవర్గ ఎంఎల్ఏ శిల్పా వర్సెస్ మాజీ ఎంఎల్ఏ బుడ్డా
- సోషల్ మీడియాలో విమర్శలతో నేతల మాటల యుద్దాలు



ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలో తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్, జనసేన పార్టీ నేతలు కలసి శ్రీశైలం నియోజకవర్గంలో హోరెత్తుతున్న రాజకీయ ఎత్తుగడలకు పైఎత్తులు వేస్తూ ప్రతిపక్షలకు అధికార పార్టీల మధ్యలో జరుగుతున్న పోటాపోటి రాజకీయాల సమీకరణలపై పాఠకులకు ప్రత్యేక కథనం





అధికార పార్టీలో అసంతృప్తి, అసమతి, అక్రమ కేసులు బెదరింపులతో రాజకీయాలు చేయడంతో నియోజకవర్గానికి చెందిన వైసిపి పార్టీ ముఖ్య నేతలే అధికార పార్టీని వీడి ప్రతిపక్షపార్టీలోకి చేరికలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో రాజకీయ వ్యూహంపై తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తనదైనశైలిలలో రాజకీయాలు కొనసాగిస్తూ పార్టీలో చేరికలు ముమ్మరంగా ప్రజలు ఆదరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయి వరకు తెలుగుదేశం పార్టీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇదే తరహాలో వైసిపి ఎంఎల్ఏ రాష్ట్ర ఎథిక్స్ కమిటి చైర్మన్ శిల్పా చక్రపాణిరెడ్డి తనదైన శైలిలో రాజకీయాలను కొనసాగిస్తున్నారు.

2లో

# కుల గణన.. పెత్తందారుల వేదన..!

(మొదటి పేజీ తరువాయి ) :

స్వాతంత్ర్యానంతరం మనదేశంలో పెత్తందారులు కులగణన జరగకుండా జాగ్రత్తలు పడ్డారు.. అంటే దేశంలో పెత్తందారులకు ఒక నీతి, పేద వర్గాలకు మరో నీతి .. అందుకే బహుజన వర్గంలో ఇప్పటికీ 15 శాతం అక్షరాస్యత లేని పరిస్థితి.. అంతకంటే సిగ్గుమాలిన పరిస్థితి మరొకటి ఉండదు.. అందుకే శ్రమజీవులైన ప్రజలను అణగద్రొక్కి, అంటరాని వారిగా చూస్తూ, వారి శ్రమ శక్తిని దోపిడి చేసి, 75 సంవత్సరాలుగా అగ్ర వర్ణాలు, పెత్తాందారులు ఇష్యారీతిన పాలిస్తూ వచ్చారు..

**కులాలకు ప్రాతినిత్యం:**

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ప్రధానమైన 153 కులాలకు 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి, 56 చైర్మన్‌లు, 672 మంది డైరెక్టర్లను నియమించి చరిత్రలో మొదటి సారిగా బహుజనులకు, రాష్ట్ర వ్యాప్త రాజకీయ ప్రాధాన్యతను కలిగించారు.. అంతేకాకుండా గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడి నుండి రాష్ట్ర మంత్రి వర్గం, పార్టీ పదవుల వరకు 80 శాతం రిజర్వేషన్‌లను కల్పించడం జరిగింది.. దళిత మహిళల సాధికారత కోసం సంక్షేమం, అభివృద్ధిని వారి పేరు మీదుగా లిఖించి వారిలో చైతన్యం తీసుకొచ్చి ఉన్నత స్థానంలో కూర్చుండబెట్టారు.. ఇది రాష్ట్ర చరిత్రలోనే నూతన అధ్యాయం. సమాజంలో 80 శాతంగా ఉన్న బహుజనులకు ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యంలో మార్పు రాకుండా సమాజం మారదు అని గట్టిగా నమ్మకంతో ఉండడంతో ఇలా చేయగలుగుతున్నాడు..

ఈ సమానత్వం అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన జరిగినప్పుడే విస్తృతమైన ప్రయోజనాలు కలుగుతాయి..అందుకే కులాల వారీగా జనాభా గణన చేయడానికి పూనుకున్నాడు.. ఇది ఎంతో సాహసోపేతమైన నిర్ణయం.. ఇప్పటి వరకు ఏవైతే ఎక్కువ జనాభా కలిగిన బీసీ కులాలు ఉన్నాయో వాటికి మాత్రమే అన్ని ప్రయోజనాలు కలిగాయి..దీని వెనుక కూడా కుట్ర దాగి ఉన్నది.. దీనివల్ల బీసీ కులాలలోనే పోటీ తత్వాన్ని పెంచి, రాజకీయంగా అడ్డంగా చీల్చి, బలహీనం చేసే కుట్ర.. కానీ తక్కువ జనాభా కలిగిన కులాలు గెలుపు, ఓటముల దగ్గర తమ ప్రతాపాన్ని చూపించి, అనేక నియోజక వర్గాలలో ఓడించిన సందర్భాలు ఉన్నాయి.. ఇది రాజకీయ పార్టీలకు కూడా నష్టమే..ఇంత కాలం తక్కువ జనాభా కలిగిన కులాలు అందని ద్రాక్ష పండు పుల్లన అని సరిపెట్టుకుని బతుకుతున్నాయి.. కారణం వాటి కుల గణన లేకపోవడమే.. కుల గణన చేయడం ద్వారా జల్లెడ బట్టి వారి వారి జనాభా ప్రాతిపదికన స్వాలంబన కలుగజేయడానికి, ఐక్యతను చాటడానికి కుల గణన ఎంతగానో తోడ్పడుతుంది..అప్పుడే నిజమైన సామాజిక మార్పు కలుగుతుంది. సమాజమంతా పెత్తందారుల గుప్పెట్లో ఉన్న నేటి తరుణంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం అంత సులభం కాదు.. అందుకే ఎవరైతే సమాజంలో పెత్తనం చేస్తూ, అన్ని వర్గాలను, అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నారో వారికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న సంచలనాత్మక నిర్ణయంతో వారికి నిద్ర పట్టక తమ కోటలు బీటలు వారితాయని కుట్రలకు తెర లేపారు.. దీంతో అనేక రకాల అబద్దాలు, అర్ధసత్యాలను దుష్ప్రచారం చేస్తూ బహుజనులను పక్కదారి పట్టించి తిరిగి తమ పూర్వ గమనాన్ని యధాలాపంగా కొనసాగించడానికి, మేక తోలు కప్పుకుని బయలు దేరుతున్నారు.. వారి కబంద హస్తాలలోనే చిక్కుకుని ఉన్న పెత్తందారులవి కూడా అవే మత్తు కూతలు.. కులాల భవిష్యత్తు తరాల అభ్యున్నతికి పాటుపడడానికి కంకణం కట్టుకోవాలి.. దానికి నడుం బిగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ లాంటి సంస్కరణ వాదులకు అందరు అండగా నిలవాలి. అప్పుడే బహుజనుల కల సాకారం సంస్కరణలు సాధ్యం, పెత్తందారులు పలాయనం చిత్తగిస్తారు.. సమ సమాజ స్థాపనకు అడుగులు పడుతాయి.. పూలే, అంబేద్కర్ మహానీయుల కలలు సాకారం చేయబడుతాయి..

## తప్పులు లేని ఓటర్ల జాబితా ఇవ్వాలి..

(మొదటి పేజీ తరువాయి ) :

20 మంది, సెక్టోరల్ ఆఫీసర్లు 234 మంది, సెక్టోరియల్ పోలీస్ ఆఫీసర్లు 212 మందిని నియమించామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఈఆర్వోలతో మాట్లాడుతూ....ఈ నెల 2, 3 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈఆర్వో లను ఆదేశించారు..బి ఎల్ వో లు తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాల్లో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు..ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే రకమైన ఫోటోలు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మృతులు, ఒక ఇంటి నెంబర్ పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తి పేరున రెండు మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపునకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, ఆదొని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, ఈఆర్ఓలు మల్లిఖార్జునుడు, రమ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## "చింతలాయపల్లెలో చిగురిస్తున్న అభివృద్ధి .."

(మొదటి పేజీ తరువాయి ) :

వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సహకారంతో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి అంబటి గుర్విరెడ్డి సోదరులు ఏనలేని కృషిచేస్తున్నారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా తీర్చాలన్న లక్ష్యంతో రూ.40లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణాన్ని చేపట్టారు. మరోవైపు అధునాతన సౌకర్యాలతో రూ.35లక్షలు వెచ్చించి, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, పలు ప్రధాన వీధులో సిసి రోడ్డు, దోభీఘాట్ నిర్మాణం, నాడు-నేడు ద్వారా పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధి ఇలా మొత్తం రూ3.50కోట్ల నిధులతో పనులు చేపట్టారు. అదే విధంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా గ్రామానికి చెందిన ప్రజలకు రూ.10కోట్లు నిధులు నేరుగా వారి ఖాతాల్లోకి జమ అయ్యాయి. మరోవైపు జలజీవన్ మిషన్ పథకం ద్వారా చింతలాయపల్లెతో పాటు మజీరా గ్రామాలైన రాఘవరాజుపల్లె, మధనంతపురం, ఎస్.చెన్నంపల్లి గ్రామాల్లో ఇంటింటికీ కొళాయి కనెక్షన్ ఏర్పాటుచేసి తాగునీటి సమస్యను పరిష్కరించే పనులు చురుగ్గా చేపడుతున్నారు. వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి తన సొంత గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం ద్వారానే ఈ అభివృద్ధి సాధ్యమయినట్లు గ్రామస్తులు పెర్కొంటున్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీచైర్మెన్ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రనాళికలు రూపొందించినట్లు అంబటి గుర్విరెడ్డి తెలిపారు.

## జగనన్నతోనే ప్రజారంజక పాలన సాధ్యం

– గుండం శేషిరెడ్డి

**బనగానపల్లె, డిసెంబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలోని 2వ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కీ జగనే ఎందుకు కావాలనే అనే కార్యక్రమం బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ కోనేటి సుమలతల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు.అనంతరం వైసీపీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారంజక పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వారు తెలిపారు.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తెచ్చారన్నారు.పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు.సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యతను ఇచ్చి నాడునేడు ద్వారా పాఠశాలలు,ప్రభుత్వ ఆసుపత్రులు,సీసీ రోడ్లు,డ్రైనేజీ వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు.పేద ప్రజల సంక్షేమ,గ్రామాల అభివృద్ధి,రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీ జగనన్న సీఎం కావాలని చెప్పారు.ప్రజలంతా జగనన్నతోనే ఉన్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్ సీఎం కావడం ఖాయమని తెలియజేశారు.అలాగే బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు,ఉపసర్పంచ్ శివకృష్ణ,ఎంపిటిసి లక్ష్మిదేవి,మండల లెవల్ ఆఫీసర్ మధుసూదన్,సచివాలయ కన్వీనర్ ఎం.సురేష్,పుల్లారెడ్డి, గృహసారథులు, వలంటీర్లు,సచివాలయ కన్వీనర్ వెంకటసుబ్బారెడ్డి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**బేతంచెర్ల, డిసెంబర్1, ప్రభాతవార్త:** పట్టణంలోని దుర్గాపేటకు చెందిన బండారు రంగస్వామి(50)అనే వ్యక్తి కర్నూలులో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు.వివరాల మేరకు దుర్గాపేటకు చెందిన రంగస్వామి డోన్ రహదారిలోని వైన్‌షాప్ సమీపంలో గురువారం రాత్రి వస్తుండగా లారీ ఢీకొనింది.అటుగా వెలుతున్న స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు.మృతుని భార్య బండారు లక్ష్మిదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.మృతునికి శంకర్ అనే కుమారుడు ఉన్నారు.

## జగనన్న ప్రజల పక్షపాతి - ఎంపిపి బుగ్గన

**బేతంచెర్ల, డిసెంబర్1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా ప్రతిపక్షాల మాటలను పక్కనపెట్టి ప్రజల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సీతారామాపురం, శంకరాపురం,బైనపల్లి గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఆయా గ్రామాలకు సంక్షేమం కోసం,అభివృద్ధి కోసం నాలుగున్నర సంవత్సరాల్లో జగనన్న ప్రభుత్వం ఖర్చుపెట్టిన నిధుల వివరాలను వెల్లడించడం జరిగింది.అన్ని సామాజిక వర్గాలకు రాజకీయాలకు అతీతంగా సంక్షేమాన్ని గ్రామాల అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వేణుగోపాల్‌రెడ్డి,కోడె వెంకటేశ్వర్లు,వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి,సొసైటీ డైరెక్టర్ రుద్రవరం నారాయణ,గూని నాగరాజు,ఎద్దులన్న, చంద్రశేఖరయ్య, పుల్లయ్య,రమణారెడ్డి, శేషిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి,పరమేశ్వరరెడ్డి,వడ్ల గోవిందయ్యచారి, మద్దయ్య,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అంటే మరణం కాదు జీవితం

**బనగానపల్లె, డిసెంబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్‌రిబ్బన్ క్లబ్ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ఐ.స్వర్ణలతాదేవి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వర్ణలతాదేవి మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అన్నారు.ఎయిడ్స్ రోగుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని వారిని ప్రేమ,దయతో ఆదరించాలని కోరారు.అలాగే రెడ్‌రిబ్బన్ క్లబ్ కాలేజ్ ఆర్డినేటర్ కె.బడేసాహెబ్ మాట్లాడుతూ ఎయిడ్స్ ఎలా వస్తుందో తెలుసుకుంటే హెచ్ఐవీ లాంటివి రావన్నారు.సురక్షిత లైంగిక కార్యకలాపాలు ఎయిడ్స్ రాకుండా కాపాడుతాయన్నారు.ఎన్ఎస్ఎస్ అధికారిణి కౌసల్యదేవి విద్యార్థిని,విద్యార్థులకు ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.ఎయిడ్స్ అంటే మరణంకాదని జీవితమన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాబునాథ్, సుధాకరరెడ్డి,

## శ్రీశైలంలో.. హోరెత్తుతున్న.. రాజకీయ ఎత్తుగడలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

ఒకవైపు ప్రతిపక్షం, మరో వైపు అధికార పార్టీలు ఇద్దరి నేతల మధ్యలో కార్యకర్తలు పార్టీ సీనియర్ నేతలు, అభిమానులు, శ్రేయోభిలాషులు యువకులో ఉత్సహం నింపే విదంగా భారీ చేరికలు కొనసాగిస్తున్నారు. మరో వైపు అధికార పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో భారీ వలసలు చేరికలు కొనసాగిస్తుంటే మరో వైపు వైసిపి పార్టీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను చేరికలను కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ సమీకరణలపై మేదావులకు, రాజకీయ విశ్లేషకులకు అంతుచిక్కడం లేదు. ఎవరికి వారే పోటాపోటిగా సర్వేలు నిర్వహించుకుంటూ మాపార్టీ అధికారంలోకి వస్తాది అంటూ అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు దీమ వ్యక్తం చేస్తున్నారు. అయితే వైసిపి పార్టీలో జరుగుతున్న అంతర్గత రాజకీయ విబేదాలతో పార్టీకి కాస్తా ఓటు బ్యాంకు తగ్గడం ఆ ఓటరులందరిని తెలుగుదేశం పార్టీ వైపు మళ్లించుకోవడంతో నియోజకవర్గంలో కొత్త తరహాలో రాజకీయాని మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మొదలు పెట్టారని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీలో ఉండి అధికారంలో ఓటరులను ప్రభావితం చేయవచ్చనే దీమ ఉన్న ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి తనకు జరుగుతున్న వెన్నుపోటు రాజకీయాలపై పసిగట్టలేక పోతున్నారు. ఏదిఏమైన్నప్పటికి నియోజకవర్గంలో ఎప్పుడు రాజకీయం ఎలా మారుతుందో ప్రజలకు అర్థం కావడం లేదు. ప్రస్తుతం నువ్వా నేనా అంటూ పోటాపోటీగా కొనసాగుతున్న రాజకీయ పార్టీల చేరికలలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ముందు వరుసలో నిలచిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీలో ఉన్న కొందరిని మళ్లీ అధికార పార్టీలోనే చేరిపించుకుంటున్నట్లు ప్రజలు విమర్శలు కురిపిస్తున్నారు. ప్రజలకు అంతుచిక్కని రాజకీయాలు కొనసాగించడంతో ఈ సారి జరగబోయో ఎన్నికల్లో వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తుందా లేక టిడిపి పార్టీని ఆదరిస్తున్న ప్రజలు అధికారంలోకి తీసుకుంటారో వేచిచూడాల్సి న సమయం అసన్నమవుతుంది.

తెలుగుదేశం పార్టీలో మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి కీలకమైన రాజకీయాలు కొనసాగిస్తున్నారు... నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది అనే బావన ప్రజలో కలిగించి ప్రజా ఆదరణ పోందుతూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గోంటు తెలుగుదేశం పార్టీలో మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి రోజు రోజుకు కీలకమైన రాజకీయాలు కొనసాగిస్తున్నారు. నియోజకవర్ ్గంలో మొత్తం 1.90లక్షలకు పైగా ఓటరుల జాబితా ఉన్నప్పటికి కీలకమైన ఓటరుల కుటుంబాలపైన తెలుగుదేశం పార్టీ దృష్టి సారించడంతో నియోజకవర్గంలో అధికారంలో ప్రతిపక్షపార్టీ అయిన తెలుగుదేశం పార్టీ ఉందని ప్రజలు నమ్ముతున్నారు. కీలకమైన నేతలు పార్టీలో చేరడంతో ప్రజలకు మరింతగా పార్టీపై నమ్మకం చేకూర్చే విదంగా కొనసాగిస్తున్నారు. 45సంవత్సరాల రాజకీయ చరిత్రలో మరో మూడు రోజులలో నియోజకవర్గంలో ఎవరు ఊహించని విదంగా రాజకీయాలు కొనసాగిస్తున్నారు.

నేతలో మాటల యుద్దాలతో విమర్శల.. రాజకీయం... గత వారం రోజుల క్రితం నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికారిక బస్సు యాత్రలో వైసిపి యువ నాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి మాట్లాడిన మాటలు తెలుగుదేశం పార్టీ మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి విమర్శలు చేస్తూ ప్రజల ముంగిట లేనిపోని ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు తిప్పికొటే విదంగా మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అబ్బకొడుకులు కలసి వచ్చిన నా వెంట్రుక కూడా పెరకలేరని పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎంఎల్ఏ బుడ్డా సవాల్ విసిరారు. నియోజకవర్గంలో సోషల్ మీడియాలో నేతలు విమర్శించుకున్న మాటల యుద్దాలతో ఒకరిపై ఒకరు పరస్పరంగా విమర్శలు చేస్తూ రాజకీయం కొనసాగించడం జరుగుతుంది.

## టిడిపి టిక్కెట్‌ల నిర్ణయానికి.. ఇంకా టైముంది

**మీ అంగీకారంతోనే ఇన్‌చార్జి అయ్యారన్న దానిపై మాట దాటవేత:**

డోన్ టిడిపి ఇన్‌చార్జిగా సుబ్బారెడ్డిని ప్రకటించేందుకు ముందు అధిష్టానం కెయి క్రిష్ణమూర్తి అనుమతి తీసుకుందన్న పాత్రికేయుల ప్రశ్నకు కెయి మాటను దాటవేసారు. అనుమతి విషయాన్ని ప్రస్తావించకుండా సుబ్బారెడ్డి ఎవరో తనకు తెలియదని కెయి ప్రతాప్‌కు తెలుసని ఇప్పుడు ప్రతాప్ రాజకీయాలకు దూరమయ్యారంటూ ఆయన నిర్ణయం ఇప్పుడు పనిలేదన్న విషయాన్ని చెప్తూ సుబ్బారెడ్డి అభ్యర్థిత్వంపట్ల ఉన్న అభ్యంతరాన్ని ఆయన పరోక్షంగా వ్యక్తంచేసారు. ఎన్నికలప్పుడు మాత్రం కోట్రికె కుటుంబాన్ని తాము బాగా వాడుకుంటున్నామని ఫణిరాజ్ కుటుంబసభ్యులకు ఆయన కితాబు నిచ్చారు.

**మంత్రి గుమ్మనూరుపై పోటీకి బిసి అభ్యర్థి కోసం అన్వేషణ:**

వచ్చే ఎన్నికలల్లో కెయి కుటుంబం డోన్‌లో పోటీచేస్తుందా లేదా అన్న పాత్రికేయుల ప్రశ్నకు కెయి మరోరూపంలో అర్థం వచ్చేలా సమాదానమిచ్చారు. మంత్రి గుమ్మనూరు ఆరాచకాలు ఎక్కువయ్యాయని ఆయన ఆటలను సాగనివ్వ కుండా చేసేందుకు మరో బిసి అయిన వాల్మీకిని టిడిపి జిల్లా అధ్యక్షుడిగా బిటి నాయుడిని చేసామన్నారు. అంతేగా కుండా ఆలూరులో సైతం గుమ్మనూరును ఓడించేందుకు సరైన బిసి అభ్యర్థికోసం తీవ్రస్థాయిలో కసరత్తులు చేస్తున్న ట్లు కెయి వెల్లడించారు. అక్కడ బలమైన బిసి సామాజికవర్గం కుర్వ వుందని అదేకాకుండా బిసిలకు బిసి అభ్యర్థినే ఉంచాలన్నదానిపై ఏ సామాజికవర్గ అభ్యర్థి ఉంటే బాగుంటుందన్న దానిపై అన్వేషణ చేస్తున్నట్లు చెప్పారు. దీన్ని బట్టి ఆలూరు, డోన్‌లో ఒకే సామాజకవర్గం మద్యనే పోటీ జరగాలన్న సంకేతాన్ని ఆయన చెప్పకనే చెప్పేసారు.

**జగన్‌ను దించడమే టార్గెట్... ఏదిపడితే అది మాట్లాడేందుకు ఆజ్ఞకావాలి:**

జగన్‌ను సిఎం పీఠంనుంచి దించాలన్న దానిపై మాత్రమే తాము టార్గెట్‌గా పెట్టుకుని పనిచేస్తున్నామన్నారు. కోడికత్తిని ఉదహరిస్తూ జగన్‌పై కోడికత్తితో దాడిచేసిన శ్రీను ఇప్పుడు ఎక్కడున్నాడని ప్రశ్నించారు. ఎత్తులు పైఎత్తులు రాజకీయాల్లో ఉంటాయని అంటూ ఏది పడితే అది మాట్లాడేందుకు నా స్థాయి అదికాదని అంటూ అన్నింటికి ఆజ్ఞకావాలి అంటూ చంద్రబాబు నిర్ణయం అన్నింటికి పరిష్కరం అన్నరీతిలో పరోక్షంగా కెయి అంగీకరించారు. ఇప్పుడు అన్ని విషయాలు మాట్లాడేందుకు సరైన సమయం కాదనికూడా ఆయన చెప్పుకొచ్చారు. సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాయిత్రి, వైస్ ఛైర్మన్ కేశన్నగౌడ్, మాజీ పట్టణ అధ్యక్షులు కోట్రికె ఫణిరాజ్, మాజీ ఎంపిపిలు టిఇ శేషఫణిగౌడ్, ప్యాపిలి తొప్పెల శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు సుదీష్‌రాజ్, కొత్తపల్లి రంజత్, కేతపల్లి రాజు, ఆలేబాద్ పరమేష్, బావిపల్లి నాగన్న, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, ఎల్లగౌడ్, రమణగౌడ్, బూర్గుల విష్ణువర్దన్‌రెడ్డి, చంద్రపల్లి ఆచారి, కిరణ్‌యాదవ్, టిఇ రాఘవేంద్ర, ఏనుగమర్రి భాస్కర్‌గౌడ్, చిట్యాల లోకేష్‌గౌడ్, దొరపల్లి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కెయి మాటల్లో కోసమెరుపు:** సుబ్బారెడ్డి ఎవరో తెనకు తెలియదన్న మాజీ డిప్యూటీ సిఎం కెయి మాటలు సామాజికమాద్యమాల్లో ప్రసారం అయిన వెంటనే ప్రజల్లో తీవ్రస్థాయిలో చర్చమొదలౌంది. గతంలో టిడిపి హయంలో సుబ్బారెడ్డిని వైకాపానుంచి టిడిపి పార్టీలో చేర్చుకునే సందర్భంలో డోన్ పాతబస్టాండ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో వేలాదిమంది సాక్షిగా డిప్యూటీ సిఎం హోదాలో కెయి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ తమకు డోన్ నియోజకవర్గంలో ఈరోజు ఒక అత్యంత విలువైన నాణెం దొరికిందని అది సుబ్బారెడ్డి రూపంలో లభించిందని కొనియాడారు. ఆనాటి కెయి మాటలను గుర్తుకు చేసుకుంటూ ఆరోజు సుబ్బారెడ్డిని విలువైన నాణెంగా ప్రశంసించిన కెయి ఈరోజు ఆయనెవరో తనకు తెలియదనడంపట్ల కొందరు విస్మయాన్ని వ్యక్తంచేయగా మరికొందరు రాజకీయాలంటే అంతేనంటూ పెదవి విరచడం విశేషం.

## అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వైకాపా ప్రభుత్వం

– బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్1, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు.శుక్రవారం బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని ఖాజీవాడలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగానే బీసీ ఇందిరారెడ్డి ఇంటింటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో ఉన్న మిని మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేసి వాటి ప్రయోజనాలను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో అనేకమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను విస్మరించి అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.గతంలో ఇచ్చిన హామీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎలాంటి నిబంధనలు పెడతామని చెప్పకుండా అధికారం చేపట్టిన తరువాత ఆ పథకాలకు నిబంధనలుపెడుతూ ప్రజలకు అందకుండా చేస్తున్నారని ఆమె ఆరోపించారు.అదే విధంగా వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నిత్యవసర వస్తువుల ధరలు,ఆర్టీసీ చార్జీలు,విద్యుత్ చార్జీల ధరలు ఆకాశన్నంటడంతో పేదవారు వాటిని కొనే పరిస్థితిలోలేరని ఆమె తెలియజేశారు.అదే విధంగా రైతన్నలకు రైతుభరోసా రూ.13500లు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందనిచెప్పిన సీఎం జగన్ నేడు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో కలుపుకుని మొత్తం తామే ఇస్తున్నట్లు ఆర్భాటం చేస్తున్నరన్నారు.అలాగే గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు.అదే విధంగా గత టీడీపీ హయాంలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక పరిశ్రమలను రా ష్ట్రంలో నెలకొల్పి ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందని ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఒక్క నూతన పరిశ్రమ కూడా ఏర్పాటు చేయించలేకపోయిందని దీంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆరోపించారు.గతంలో పేద ప్రజలు ఆనందంగా వారి వారి పండుగలు జరుపుకోవాలని చంద్రబాబు నాయుడు సంక్రాంతి కానుక,రంజాన్ తోఫా వంటి కానుకలు ఇచ్చారని కాని ఇప్పుడు వాటిని ఈ ప్రభుత్వం వాటిని ఇవ్వడం మానేసిందని ఆమె అన్నారు.రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలు పిలుపునిచ్చారు.టీడీపీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య,కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి,పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టిప్‌టాప్ కలాం,వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్,బొబ్బల రామమద్దిలేటిరెడ్డి,నుసి విష్ణువర్ధన్‌రెడ్డి,శ్రీ విష్ణుఫౌండేషన్ అధినేత కొణిదేల పుల్లారెడ్డి,లాయర్ నాగేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిగులు భూములను పంచండి

నంద్యాల, డిశంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి

కేనేరు రంగారావు సిఫార్సు మేరకు రాష్ట్రంలో ఉన్న మిగులు భూములను పేదలకు పంచాలని సిపిఐ జిల్లా కార్యదరి ్శ రంగారావు డిమాండు చేశారు.శుక్రవారము అయన సిపిఐ కార్యాలయంలోమ విలెకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోఅన్ని జిల్లాల్లో మండలాల్లో గ్రామాల్లో చాలా చోట్ల మిగులు భూములున్నాయని వాటిని ఏమీ లేని పేదలకు పంచాలని అయన డిమాండు చేశారు ఈకార్యక్రమంలో సహాయ కార్యదర్వి ఎస్బుంబాపకృద్దీన్,జిల్లా సభ ఒయలు సంజీవులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై ర్యాలీ

**కోడుమూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో ఓటర్ నమోదుపై శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్ సారధ్యంలో సాగింది. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులంతా ఓటర్ నమోదు చేసుకోవాలని నినాదాలు చేశారు. ముందుగా అధికారులు ఈ కార్యక్రమంపై ఉదయం నుంచి ఆటోలో మైకు ద్వారా విస్తృత ప్రచారాం చేయించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు తాహశీల్దార్ జయ శ్యన్న,ఎంపిడివో చంద్రశేఖర్ ,ఆర్అండ్‌బి ఎఇ సుజాత,వ్యవసాయ అధికారి రవిప్రకాష్,ఎన్నికల డిటి ప్రవీణ్ కుమార్, రామాంజినేయులు, రఘువీర,క్రిష్ణారెడ్డి, విఆర్వోలు ఎల్లప్ప,నారాయణ,పరమేష్,సంజీవరెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదరు ్శలు బి. వెంకటేశ్వర్లు,ఉస్సేని,మురళీధర్, మహేంద్రనాథ్, సంజీవకుమార్, సుధాకర్,క్రిష్ణ,రాజ్యలక్ష్మీ,విజయభారతి,ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.54కోట్లతో బిజినవేముల గ్రామాభివృద్ధి

**నందికొట్కూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఎక్కడ లేనంతగా బిజినవేముల గ్రామంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సహకారంతో రూ.3.54 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వైసిపి మండల అధ్యక్షులు, సర్పంచ్ జి.రవియాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా పల్లెకు పోదాం మండలంలోని బిజినవేములలో ముగింపు కార్యక్రమానికి వైకాపా మండల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతంచేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు నామీద నమ్మకంతో గ్రామ ప్రజలు గెలిపించారని, నాభాధ్యతగా గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నానని, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇవ్వాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పార్టీలకు, కులమతాలకు అతీతంగా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రత్యక్షంగా రూ.3.54కోట్లు పరోక్షంగా సి.యం. విడుదల చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు అన్ని విధాల లబ్దిపొందారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతు ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను సైతం నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మండల వైసిపి అధ్యక్షులుగా నాకు అవకాశం కలిపించిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నాయకత్వంలో పార్టీ కోసం పని చేస్తానని, మనందరం 2024 ఎన్నికల్లో కష్టపడి ప్రజలు మరోసారి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వాదించాలనే నినాదంతో పని చేద్దామని ఆయన తెలిపారు. పల్లెకు పోదాం కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఆయన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గంగమ్మ దేవాలయం ప్రారంభం

**మంత్రాలయం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠం సమీపంలో నిర్మించిన గంగమ ్మ దేవాలయ ప్రారంభ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఉదయం నుండే గంగమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుంకుమార్చన,కలశ ప్రతిష్ట,ఆకుపూజ తదితర పూజలు చేశారు.అనంతరం గంగమ్మ దేవిని పట్టణంలోని పురవీధుల గుండా అశేష భక్తుల మధ్య ఊరేగించారు.శ్రీమఠం పీఠాధిపతి గంగమ్మ దేవాలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం ప్రకటించారు.ఈ దేవాలయ ప్రారంభోత ్సవానికి టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి,టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డిలు విచ్చేశారు.వీరు గంగమ్మ దేవిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,సర్పంచ్ భీమయ్య,బొంబాయి శివ,ఉప సర్పంచ్ పరమేష్ అధిక స ంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముమ్మురంగా పంట కోత ప్రయోగాలు

– ఎకరాకి 43బస్తాలు దిగుబడి

**వెలుగోడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** పంట కోతలు ప్రయోగాలు మండలంలో జోరుగా కొనసాగుతున్నాయి అని మండల వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. వరి సరాసరి దిగుబడి నిర్ధారణకు ప్రభుత్వం ఏటా ఈ ప్రయోగాలను కొనసాగిస్తున్నదన్నారు. మండలంలో ఈ ఏడాది విస్తారంగా ఏడు వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. వేసిన పంటలు చేతికి రావడంతో కోతలు మొదలయ్యాయి. వరి పంట నష్టపరిహారాలు చెల్లింపుకు పంట దిగుబడులను పసిగట్టేందుకు ఈ ప్రయోగాలు ఉపయోగపడునున్నాయని తెలిపారు. పంట కోత ప్రయోగ లక్ష్యం పంట దిగుబడి నిర్ధారణ కావడమే జిల్లా కేంద్రంలోని సీపీవో కార్యాలయం సూచనల మేరకు ఈ ప్రయోగాలు నిర్వహించడం జరుగుతుంది. ముందుగా ఏప్రాంతంలో పంట కోత ప్రయోగం చేయాలన్న అంశం మండల తహసీల్దార్, వ్యవసాయశాఖ కార్యాలయాలకు సమాచారం పంపిస్తారు. మండలంలో రెవెన్యూ కార్యాలయ ఏస్వోఫౌల్ వ్యవసాయ శాఖాధికాఆరి పవన్‌కుమార్ సంయుక్తంగా ఈ ప్రయోగాలు కొనసాగిస్తారు. గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులను ఇందులో భాగస్వాములను చేస్తారన్నారు. వారు నిర్ణీత పొలంలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని పంటను ఇందుకు ప్రామాణికంగా తీసుకుంటరని, ఇందులోని పంటను కోసి పంట పనలను బయటికి తెచ్చివేరుగా వేస్తారని, ఈపనలను కొట్టివేస్తారు. వరి పంట కొత్త ప్రయోగాలలో ఎకరాకు 43 బస్తాలు దిగుబడి వచ్చిందని ఏవో తెలిపారు.

## అర్హులను ఓటర్లుగా నమోదు చేయాలి-తహశీల్దార్

జూపాడుబంగ్లా, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఓటర్ల నమోదు కార్యక్రమానికి ఈ నెల 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నయోదు దే నిర్వహిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని తహశీల్దార్ పుల్లయ్య యాదవ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 10 నుండి సాయంత్రం 5వరకు ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లలో బిఎల్ఓల ఆధ్వర్యంలో ఓటరుగా నమోదు చేసుకోవచ్చారు. బిఎల్ఓలు పోలింగ్ బూత్‌ల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఓటరు నమోదు చేసుకునే వారు 2024 జనవరి 1 నాటికి18 సంవత్సరాలు పూరైయిన వారు మాత్రమే ఓటరు నమోదుకు అర్హూలన్నారు. అదే విధంగా ఓటరు జాబితాల్లో మిస్సింగ్ పేర్లు ఉన్న వారు కూడా నమోదు చేసుకోవచ్చున్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు ఉంటే కూడా చేసుకోవచ్చారు. ఈ ఆవకాశాన్ని యువతీ యువకులు ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ఆదోనిటౌన్, డిసెంబర్01, ప్రభాతవార్త;** ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఎయిడ్స్ అనే వ్యాధి ఎందుకు వస్తుంది, నివారణ ఏమిటి అనే విషయాలపై అవగాహన కల్పించినట్లు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ చెప్పారు. ఎయిడ్స్ వ్యాధి హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ వల్ల కలుగుతుందన్నారు. ఎయిడ్స్ అంటే ఆక్వాయిడ్ ఇమ్యూనియస్ డెఫిషియన్సీ సిండ్రోమ్ అని అర్థం అని, ఈ వ్యాధి లైంగిక సంపర్కం వల్ల, రక్తం ద్వారా, తల్లి నుంచి బిడ్డకు సంక్రమిస్తుందన్నారు. జ్వరం, నీళ్ల విరేచనాలు, ఆకలి తగ్గిపోవుట, క్షయవ్యాధి నిమోనియా తదితర లక్షణాలు ఉంటాయన్నారు. ఎయిడ్స్‌ను సురక్షితమైన శృంగారం, రక్తం ఇచ్చేటప్పుడు దాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం, ఒకరికి వాడిన సూదులు వేరే వాళ్లకు వాడకుండా ఉండాలన్నారు. దోమకాటు, దగ్గు, తుమ్ము, ఒకే మరుగుదొడ్లు వాడడం, ఎయిడ్స్ కలవారితో కలిసి జీవించడం వల్ల ఎయిడ్స్ వ్యాధి సోకదన్నారు. ప్రస్తుతానికి మంచి మందులు మనకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆ మందులు తీసుకుంటూ రోగనిరోధకశక్తి పెంచుకునేందుకు సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రసాదరావు, పట్టణాధ్యక్షుడు ధర్మారెడ్డి, ఈసీ మెంబర్లు ఓంప్రకాష్, డాక్టర్ ఉషారావు, వనపరాజు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కిట్లు పంపిణీ చేసిన సింగిల్‌విండో చైర్మన్

**మిడుతూరు, డిశంబర్01, ప్రభాతవార్త;** మండలంలోని నాగలూటి గ్రామంలో ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన పథకం కింద ప్రకృతి వ్యవసాయం చేయుచున్న రైతులకు సింగిల్‌విండో చైర్మెన్ తమ్మిదల నగతులసిరెడ్డి, వ్యవసాయాదికారి పీరునాయక్‌లు రైతులకు విత్తనాల కిట్లు పంపిణీ చేశారు. ఇంటి ఆవరణలో వీటిని సాగు చేసుకుని ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం సేంద్రియ ఎరువులతో కూరగాయలు, కూరలు ఉత్పత్తి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ గిట్లు పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 3న హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపికలు

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 1, ప్రభాతవార్త:** జిల్లా సబ్ జూనియర్ బాలురు, బాలికల హ్యాండ్‌బాల్ జట్టు ఎంపికలు ఆదివారం కర్నూలులోని ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి రుద్రరెడ్డి తెలిపారు. ఈఎంపికలో పాల్గొనేవారు జనవరి 1 2008న లేదా ఆ తరువాత పుట్టినవారై ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఈనెల 8 నుంచి గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంటులో పాల్గొంటారన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆదివారం ఉదయం 11 గంటలకు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, పాస్‌ఫోటోసైజు ఫోటోలతో హాజరుకావాలన్నారు. వివరాలకు 9440222232 నంబరును సంప్రదించాలన్నారు.

## బాబుతోనే రాష్ట్ర ప్రజల అభివృద్ధి సాధ్యం-తెదేపా

**వెల్దుర్తి, డిసెంబర్1, ప్రభాతవార్త :** నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర ప్రజల అభివృద్ధి సాధ్యమని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు.పట్టణంలోని 16 వార్డులో ఆయన తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగారు.ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కొన్ని నెలలు ఓపిక పట్టండి మనందరికి మేలు చేసే తెదేపా ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు.ఈ ప్రభుత్వంలో మనందరం కష్టాలు పడుతున్నామన్నారు.వైకాపా ప్రభుత్వం నిత్యావసవస్తువుల నుంచి పెట్రోల్,డీజిల్,గ్యాస,విద్యుత్ బిల్లులు వరకు అన్ని ధరలను అదుపులోకి తీసుకురావడంలో విఫలం అయ్యిందన్నారు.రైతుల కష్టం చూడలేకపోతున్నామన్నారు.వరుణదేవుడు కరుణించక ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టక పోవడంతో చాలా మంది రైతులు తమ ప్రాణాలు పొగొట్టుకుంటు న్నారన్నారు.తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,

## యువతీ,యువకులు ఓటర్లుగా నమోదు చేయించుకోండి



**మంత్రాలయం,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** మంత్రా లయం నియోజకవర్గంలోని 18 సం.లు నిండిన యువతీ,యువకులందరూ ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచాలామంది యువకులు ఓటర్లుగా నమోదు చేయించుకోనట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.2024 జనవరి నెల వరకు 18 సం.లు ఎవరికి నిండుతాయోఅలాంటి యువకులు సైతం ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు.నేడు,రేపు రెండు రోజుల పాటు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసిందన్నారు.అధికారులు ఆయా గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్‌ల వద్దకే వచ్చి ఓటర్లుగా నమోదు చేస్తారన్నారు.యువకులు ఓటుహక్కు కలిగి ఉండి తమఓటు వేసినప్పుడే తమలాంటి రాజకీయ నాయకులను ప్రశ్నించడానికి వీలు అవుతుందన్నారు.ఓ భారతీయ పౌరుడు,పౌరురాలిగా 18 సం.లు నిండిన ప్రతిఒక్కరూ ఖచ్చితంగా ఓటుహక్కు కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, మల్లికార్జునరెడ్డి, వ్యాసప్పస్వామి,చావడి వెంకటేష్,అమర్‌నాథ్‌రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి,అశోక్‌రెడ్డి, విజయరామిరెడ్డి,అబ్దుల్, యోబు,వట్టెప్ప నరసింహులు, గురురాజు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక పునర్నిర్మాణానికి ఎంపీ నిధులు ఇవ్వండి



**కర్నూలు విద్య, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కర్నూలు నగర సమీపాన ఉన్న వెంకాయ్‌పల్లె హిందూ శ్మశాన వాటిక కర్నూలు టు గుంటూరు డబుల్‌రోడ్డు విస్తరణలో కొంతమేర స్మశానవాటిక కోల్పోయిందని రోడ్డు వెడల్పులో పోను మిగిలిన ఉన్న స్మశాన వాటికలో మురుగునీరు, కంపచెట్లు, అపరిశుభ్రంగా ఉందని దీనిని గమనించిన వెంకాయపల్లె గ్రామస్థులు హిందూ శ్మశాన వాటికని గ్రామస్థుల సహకారంతో చందాల రూపంలో శ్మశానంలో మట్టిని ట్రాక్టర్ల ద్వారా తెచ్చుకొని చదును చేసుకుంటున్నారన్నారు. స్మశాన వాటికలో చేతిపంపు బోరు, ఒక వాటర్ మీని ట్యాంక్‌ను కర్నూలు ఎంపీ నిధుల నుండి ఇవ్వాలని వెంకాయపల్లె గ్రామస్థులు కోరారు. ఈకార్యక్రమంలో ఎం చిన్నయ్య, బజారి, ఎం రాజు, వెంకటేశ్వర్లు, స్వాములు, బాలు పాల్గొన్నారు.

## మరోసారి జగనన్నకు అవకాశం ఇచ్చి గెలిపించుకుందాం



**ఆదోనిటౌన్, డిసెంబర్01, ప్రభాతవార్త;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, మరోసారి జగనన్నకు అవకాశం ఇచ్చి గెలిపించుకుందాం మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతమ్మ, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని 18వ వార్డులో వార్డు కౌన్సిలర్ చలపతి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా వారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అభివృద్ధి ఫలాల డిస్‌ప్లే బోర్డును ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రదర్శనగా వెళ్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద, బడుగు, బలహీనవర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా నిలిచారన్నారు. అమ్మ ఒడి, వసతిదీవెన, వైఎస్సార్ చేయూత, ఫీజు రీయింబర్స్‌మెంట్ జగనన్న ఆసరా, జగనన్న గోరుముద్ద ఇలా అనేక పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని ప్రతి పేదోడికి ఇంటి స్థలం, టిడ్కో ఇళ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జగనన్నకే ఓటు వేసి గెలిపిద్దామని, రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే సంక్షేమ పథకాల సారథి కాబట్టే మరోసారి సీఎంను చేస్తే రెట్టింపు పథకాలు, ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరుగుతుందన్ననరు. మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు విశ్వనాథ్, తాయప్ప, నాగరాజు, సిద్ధ, బొజ్జప్ప, నరసింహులు, ప్రహ్లాద, పరమేష్, మధు, మణి, నాయకులు, పాల్గొన్నారు.

## మైపర్ ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే ర్యాలీ



**కర్నూలు విద్య, డిసెంబరు 1, ప్రభాతవార్త:** నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల అధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించి ర్యాలీని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రెటరీ డా.ఆదిమూలపు సతీష్ హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.రవికుమార్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా ర్యాలీ కళాశాల నుండి వినాయక ఘాట్ వరకు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డా.ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించడం కన్నా నివారణ మేలని ఆరోగ్యవంతమైన జీవితం ప్రజల హక్కు అని తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఎయిడ్స్‌వ్యాధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.సురేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విజయనగరం జట్టు



**గోనెగండ్ల డిశంబరు 1 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా కబడ్డీ పోటీలలో విజయనగరం జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన విజయనగరం జట్టుకు స్థానిక నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి షీల్డ్,ప్రశంసాపత్రం అందజేశారు.ద్వితియ స్థానంలో శ్రీకాకుళం జట్టు నిలిచింది. మూడో బహుమతిని గుంటూరు ,విశాఖపట్టణం గెలుచుకు న్నారు. గత నెల 29 నుంచి డిశంబరు 1వ తేది వరకు మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు రాష్ట్ర స్థాయి 70వ సీనియర్ మహిళా కబడ్డీ పోటీలను నిర్వాహకులు నిర్వహించారు.ఈ పోటీలను స్వర్గీయ మేకల పెద్ద రంగస్వామి స్మారకార్థం నిర్వహించారు.ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 180 మంది క్రీడాకారులు హజరయ్యారు.అలాగే 50 మంది నిర్వాహకులు పాల్గొన్నారు.13 జిల్లాల క్రీడాకారుల మధ్య కబడ్డీ పోటీ రసవత్తరంగా హోరాహోరిగా సాగింది.ఈ పోటీలలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేశారు.ఎంపికైన క్రీడాకారులు డిశంబరు 10 పంజాబ్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు.ఈ రాష్ట్రస్థాయి పోటీలను కర్నూలు జిల్లా కబడ్డీ అసోషియేషన్, ఆంధ్రకబడ్డీ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోటీల నిరా వ్యహకులు కుబేర్‌నాయుడు,జాకీర్ ఉస్సేన్,మాజీ కో ఆప్షన్ సభ్యులు బందెనవాజ్,మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ మన్సూర్,సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి,రామన్,దేవేంద్ర,ఇస్మాయిల్,సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

**జాతీయకబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే:** రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రాష్ట్ర కబడ్డీ పోటీలలో ప్రతిభ కనపరిచిన వారిని నిర్వాహకులు,సెలెక్షన్ కమీటి సభ్యులు గాయిత్రి,సుబ్బరాజు, ముసలినాయుడు 16 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. తిరుపతమ్మ(కృష్ణా),గౌరి(విశాఖపట్టణం), రామలక్ష్మి(విజయనగరం),సంధ్య (శ్రీకాకుళం),సోని (చిత్తూరు),భువన(విజయనగరం),వరలక్ష్మి (గుంటూరు), హసీనా (శ్రీకాకుళం),కవిత (కర్నూలు) రామలక్ష్మి(విశాపట్టణం),శ్రావణి (శ్రీకాకుళం),రేవతి(కర్నూలు) త్రివేణి(గుంటూరు),హరిత (శ్రీకాకుళం),నందిని(ప్రకాశం),తన్వినాయుడు(కృష్ణా),లను ఎంపిక చేశారు.వీరు ఈనెల 10 న పంజాబ్‌లో జరిగే జాతీయ క్రీడాలలో ఏపీ తరుపున ఆడనున్నారు.

## వ్యవసాయ సలహా మండలి సమావేశం



**చాగలమర్రి,డిసెంబర్1,ప్రభాతవార్త:** మండలంలోని గొడగనూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ సంజీవరాయుడు అధ్యక్షతన గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ మాట్లాడుతూ రబీ పంటకాలానికి సంబంధించి ఈ పంట నమోదు ప్రారంభించడం జరుగుతుందని రబీ పంటలు సాగుచేసే రైతులు తప్పకుండా పంటనమోదు చేసుకోవాలని కోరారు.అదే విధంగా వాతావరణ కేంద్రం సూచనల మేరకు ఈనెల 4,5తేదిల్లో తుఫాన్ ప్రభావం ఉన్నందువల్ల కల్లాల్లో ఉన్న ధాన్యం,కోతకు వచ్చిన మినుము,కోసిన వరి పంటలపై తగిన జాగ్రత్తలు పాటించావలసిందిగా కోరారు.పీఎం కిసాన్‌కు సంబంధించి ఇంకా ఎవరైనా ఈకేవైసీ,ఎంపీసీఐ మ్యాచింగ్ కానివారు ఈనెల 31వ తేదిలోపు చేయించుకోనియెడల వారికి రాబోవు పీఎం కిసాన్ నగదు జమ కాదని తెలిపారు.ఈ సమావేశంలో కార్యదర్శి దస్తగిరి,వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

## రంగాపురంలో వైసీపీ కార్యకర్త మృతి

- నివాళులర్పించిన ఎంపిపి బుగ్గన



**బేతంచెర్ల,డిసెంబర్1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త రామసుబ్బయ్య (58)అనారోగ్యంతో మృతి చెందగా ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలతోపాటు పలువురు నాయకులు భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.చాలా కాలంగా పార్టీలో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన రామసుబ్బయ్య మంచి కార్యకర్త అని నాయకులు అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.వారితోపాటు సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు,మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి,బీరవోలు నాగేశ్వరరెడ్డి,మద్దిలేటిస్వామి చైర్మన్ సీతారామచంద్రుడు,రుద్రవరం నారాయణ,వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి,గూని నాగరాజు,సత్యంరెడ్డి,తిమోతి తదితరులు ఉన్నారు.

## ఓటర్ జాబితా పై స్పెషల్ క్యాంప్

**పత్తికొండ,డిసెంబర్1,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో ఓటర్ జాబితాలో మార్పులు,చేర్పులు చేసుకునేందుకు స్పెషల్ క్యాంప్‌ను శుక్రవారం తహసీల్దార్ విష్ణుప్రసాద్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో పేర్ల మార్పులు,చేర్పుల కొరకు ఫారం-6,ఫారం-7,ఫారం-8లను అందజేయాలన్నారు.అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటర్ జాబితాలో పేర్ల నమోదు కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.అలాగే బీఎల్‌వోలకు కూడా దరఖాస్తులు ఇవ్వవచ్చునని ఆయన తెలియజేశారు.బీఎల్‌వోలకు రెండు రోజులపాటు స్పెషల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు ఈ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.ప్రతి బూత్ కమిటీలో ఓటర్ల లిస్ట్‌ను చూసుకోవాలని ఆయన తెలియజేశారు.

## ఓట్లను నమోదు చేసుకోండి

**క్రిష్ణగిరి,డిసెంబర్1,ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓట్లను నమోదు చేసుకోవాలని 2,3 తా రీఖుల్లో స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు.ఓటరు పేరులో తప్పులున్నావారు, అడ్రసు మా ర్పు కోరు వారు స్థానిక బి.యల్.ఓలను కలిసి నమోదు చేసుకోవచ్చునన్నారు.పోన్ నెంబరు తదితర వివరాలు ఓటరు కార్డునందు నమోదు చేసుకోవచ్చునని తహసీల్దార్ రాజేశ్వరి తెలిపారు.ఈ అవకాశంను మండల ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు

## క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం-ఆంధ్రా



**నందికొట్కూరు,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమని మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్,యం.పి.డి.ఓ.శోభారాణి తెలిపారు. శుక్రవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులతో ఆడుదాం-ఆంధ్రా- 2023 సంసిద్దత సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత మకంగా చేపట్టిన ఆడుదాం-ఆంధ్రా-2023 క్రీడలను సచివాలయ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించబోతున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కళాశాలల్లో, ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన వ్యాయోపాధ్యాయులకు అధికారులు దిశా నిర్దేశ్యం చేశారు.15 ఏళ్ళు పైబడిన పురుషులు, స్త్రీలు క్రీడల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ నమోదు ప్రక్రియలో వార్డు వాలెంటీర్లు చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. సంభందిత క్రీడల్లో సచివాలయ సిబ్బందికి శిక్షణ, మౌళిక వసతులు, కమిటీల ఏర్పాటు విధి విధానాలు మరియు ముఖ్య అంశాలపైన సమీక్షా నిర్వహించారు. యం.ఇ.ఓ.ఫైజున్ని షాబేగం, ఉమ్మడి జిల్లాల శాప్ కో-ఆర్డినేటర్లు ఎస్.రవి, పి.శ్రీనాథ్, నియోజకవర్గం ఇన్‌చార్జ్ డోరతి, మండల ఇన్‌చార్జ్ వీరన్న, జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రియాజుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అంటువ్యాధి కాదు - డాక్టర్ ఆశా



**బేతంచెర్ల,డిసెంబర్1,ప్రభాతవార్త:** అతి భయంకరమైన వ్యాధిగా భావించే హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని క్షణికావేశంలో మనిషి చేసే చిన్నపాటి తప్పిదం వల్ల వచ్చే వ్యాధి అని డాక్టర్ ఆశా అన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హ్యాండ్స్ ఆధ్వర్యంలో స్థానిక యూపీహెచ్‌సీ నందు హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యువతీయువకులతోపాటు పురుషులు,మహిళలు లైంగిక సమయాల్లో సురక్షితమైన పద్ధతులు పాటించకపోవడం వల్ల ఎయిడ్స్ లాంటి వ్యాధులు ప్రబలుతాయని వీటి పట్ల ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాలని డాక్టర్ ఆశా సూచించారు.అనంతరం పాతబస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం ప్రజలచే హెచ్ఐవీ/ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది,హ్యాండ్స్ సిబ్బంది విజయలక్ష్మి,శాంతి, షాలిని,సుకన్య,సుహాసిని,సునీత,ఐసీటీసీ కౌన్సిలర్ పరమేశ్వరి,ఎల్‌టీ మనోహర్ పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై ర్యాలీ



**చాగలమర్రి,డిసెంబర్1,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని మండల వైద్యాధికారి ఇమ్రాన్ ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని పలు వీధుల గుండా ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజల్లో ఎయిడ్స్ పట్ల అవగాహన ఎంతో అవసరమన్నారు.అలాగే ఎయిడ్స్ పై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సీహెచ్‌వో రమణమ్మ, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి,సీతారాములు,ఆరోగ్య,ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి సిఐని కలిసిన తెదేపా నాయకులు



**వెల్దుర్తి,డిసెంబర్1,ప్రభాతవార్త :** వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న సురేష్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం జిల్లా,మండల తెదేపా నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా తెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,నాయకులతో కలిసి సిఐ కార్యాలయానికి చేరుకొని సిఐకు పూలమాల వేసి పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరభద్రుడు,రామక్రిష్ణఆచారి,మెకానిక్ నారాయణగౌడ,రామచంద్రనాయుడు,యం.బజారు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి - ఎంఈఓ సుభాన్



**పగిడ్యాల, డిశంబరు 1,ప్రభాతవార్త :** క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. 12 మంది బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మాజీ ఎంపిటీసి పాలూరు వెంకటేశ్వర్లు రూ. 6000లు విలువచేసే క్రీడా దుస్తులను క్రీడాకారులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగాజెడ్పీపాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ క్రీడాకారులు వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడారంగంలో రాణించాలన్నారు.పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధక్రీడాపోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుతూ విజయం సాధిస్తున్నారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను క్రీడాదుస్తులు పంపిణీ చేసిన పాలురు వెంకటేశ్వర్లు అభినందనీయుడనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు అధ్వర్యంలో క్రీడాదుస్తులు అందజేసిన పాలూరి వెంకటేశ్వర్లును దుశ్శాలువా పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులురషీద్‌మియ్యా, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, కోచ్ శివ, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, సిఆర్‌పి మధునాయుడు క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రబీలోసాగు చేసిన పంటల నమోదు అర్‌బికేలో చేయండి



**కోవెలకుంట్ల,డిశంబరు 1,ప్రభాతవార్త :** రైతులు రబీలో సాగు చేసిన పంటల వివరాలను అయా అర్‌బికేలో నమోదు చేయించాలని ఎఓ నిరంజన్ కోరారు.ప్రస్తుతము వర్షాభావ పరిస్థతుల దృశ్య ప్రభుత్వం చే లబ్దిజరుగాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోలు చేయించుకోవాలని కోరారు కావున ప్రతి రైతు రబీలో సాగు చేసిన పంటల వివరాలను తప్పని సరిగా అర్‌బికేలు నమోదు చేయాన్నారు. సాగు చేసిన జొన్న, శనగ, తదితర పంటల వివరాలను నమోదు చేయించాలని కోరారు.

## వైద్య కళాశాలలో సెక్యూరిటీ సిబ్బది నిరీక్షణ



**కర్నూలు అర్బన్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కర్నూలు వైద్యకళాశాలలో సెక్యూరిటిగా విధులు నిర్వహిస్తున్న దాదాపు 30 నుంచి 40 మంది వరకు సూపర్‌వైజర్లను సెక్యూరిటిగార్డ్స్‌గా సిబ్బందిని శుక్రవారం వైద్యకళాశాల అధికారులు అందరిని పిలిపించినట్లు తెలిపారు. అయితే మధ్యాహ్నం 3గంటలు అయినా కూడ ఏ అధికారి వచ్చిన తమను ఎందుకు పిలిచారు, మేం చేసిన తప్పులు ఏంటి అని చెప్పకుండా మేం ఇండ్లకు పోతే మా డ్యూటితీసివేస్తామని, ఎఫ్ఆర్ఎస్ నుంచి మమ్ములను తొలగిస్తామని చెబుతున్నారని వాపోయారు. ఇందుకు కారణంగా మెడికల్ కళాశాలలో వారం నుండి జాబ్ నోటిఫికేషన్ల కొరకు అప్లికేషన్లు ఇవ్వడానికి వచ్చిన ఆర్జీదారులకు రెండురోజులైనా చెక్‌లిస్టు ఇవ్వనందుకు విసిగివేసారి 30 తారీఖు అర్జీదారులు రోడ్డుఎక్కి బైఠాయించి ధర్నా చేయడంతో ఆ ధర్నా కారణంగా సెక్యూరిటిపై మెడికల్ కళాశాల అధికారి అందరిని పిలిపించడం జరిగిందని అందరం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తిండి తిప్పులు లేకుండా ఎదురుచుస్తున్నా ఒక్క అధికారి కూడ వచ్చి పరామర్శించలేదని ఈవిషయంపై తమతో ఏవరు మాట్లాడలేదని తెలిపారు. రోడ్డుపై బైఠాయించిన అర్జీదారుల చెక్‌లిస్టుకు సంబంధించి మాకు వారికి ఎలాంటి సంబంధం లేదని వారు రోడ్డుమీద ధర్నాచేస్తే అందుకు తప్పు మమ్ములను పడుతున్నారని సెక్యూరిటి సిబ్బంది వాపోయారు. అసలే నాలుగైదు నెలల నుండి జీతాలు లేక ఎన్నోసమస్యలు ఎదుర్కొంటూ ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగలేకున్నా సమయానికి డ్యూటికి హాజరై తిరిగి వెళ్లె సమయంలో మమ్ములను ఇబ్బందులకు గురిచేయడం బాధకరం అన్నారు. ఇక్కడ చిన్నపిల్లల తల్లులు కూడ ఉన్నారని కొంత మంది సెక్యూరిటి సిబ్బంది మొరపెట్టుకున్నారు. అయితే మెడికల్ కళాశాలలో వారం రోజుల నుండి అప్లికేషన్స్ ఇవ్వడానికి వచ్చిన అర్జీదారులకు కళాశాల సిబ్బంది ఎటువంటి వసతులు కల్పించకపోవడం తెలిసిన విషయం చెక్‌లిస్టులు, ఇవ్వకపోవడం బహిర్గతమైన విషయమే. ఇప్పటికే చెక్‌లిస్టులు టెబుల్‌మీద ఉంటే అక్కడికి వచ్చిన అర్జీదారులు వారిపేర్లు చూసుకొని చెక్‌లిస్టుతీసుకోమని చెప్పడం గమనార్హం. ఇలా అర్జీదారులకే చెక్‌లిస్టులు ఇవ్వడం కారణంగా ఎన్నోసమస్యలు తలెత్తిన విషయం అందరికి తెలిసిన విషయం విధితమే. ఈసమస్యకారణంగా 30వ తేది రోడ్డుఎక్కి బైఠాయించి ధర్నా చేయడం జరిగింది. దీనిపై అధికారులు చర్యలుతీసుకోకపోవడం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు నివ్వేరపోయారు. వారితో పాటు వచ్చిన సహాయకులు కూడ నిర్ఘాంతపోయారు.

## రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి - వ్యవసాయ అధికారి

**మహానంది, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రైతులు రబీలో వేసిన పంటలకు తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది మండలం మసీదుపురంలో రబీలో వేసిన పంటలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నిరైతు భరోసా కేంద్రాల్లో ఈపంట నమోదు కార్యక్రమం ప్రారంభమయిందని రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఈ ఎండకారులో వేసిన ప్రతిపంటను పొలం వద్దకు వెళ్లి ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈక్రాప్ నమోదు చేసుకోవడం వల్ల ప్రకృతి వల్ల జరిగే నష్టపోతే పెట్టుబడి రాయితీకి అర్హులు అవుతారని తెలిపారు. పంటలను మద్దతు ధరకు అమ్ముకోవడానికి, రైతు భరోసా, 0 వడ్డీరాయితీ, ప్రభుత్వ పథకాల లబ్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**జూపాడుబంగ్లా, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో శుక్రవారం వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో కస్తూరిబా పాఠశాల బాలికలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పిహెచ్‌సి నుంచి ప్రారంభమై క్వార్టర్స్ మీదుగా జూపాడుబంగ్లా బస్టాండ్‌కు చేరుకుంది. ముందుండు - చేయూతనివ్వు - గమ్యం చేర్చు, ఎయిడ్స్ అంటువ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి, నిశ్శబ్దాన్ని చేధించండి, ఎయిడ్స్‌తో ప్రమాదం పొంచివుంది..జాగ్రత్త, ఎయిడ్స్ గురించి తెలుసుకోండి, మిమ్ములను మీరే రక్షించుకోండి అంటూ విద్యార్థినిలు నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్‌లో బాలికలచే మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గంగాధర్, హెల్త్‌సూపర్‌వైజర్ రాముడు, ఎంఎల్‌హెచ్‌పి అనూష, ఆరోగ్య కార్యకర్త విక్టోరియా రాణి, ల్యాబ్ టెక్నీషియన్ చెంచన్న, చెల్డ్ పొందు ఇండియాకు చెందిన లింక్ వర్కర్ షాజహాన్, కస్తూరిభా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భూమి హక్కు చట్టాన్ని రద్దు చేయండి

ఆత్మకూరు కోర్టు బయట నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు

**ఆత్మకూరు డిసెంబర్1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు చట్టం 23ను వెంటనే రద్దు చేసి పేద ప్రజలకు న్యాయం చేసే విదంగా ప్రభుత్వ తీరు మార్చుకోవాలని ఆత్మకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవరెడ్డి, సెక్రటరి గొడుగు రవికుమార్, సీనియర్ న్యాయవాదులు కంచర్ల గోవిందరెడ్డి, నూర్ మహ్మద్, సుధాకర్‌రెడ్డి, గిరిరాజు, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కోర్టు బయట న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద వారికి అన్యాయం చేసే విదంగా భూ హక్కుల చట్టాలపై సివిల్ కోర్టుకు ఎటువంటి పరిధి ఉండదని తెలిపారు. ఈ చట్టం ద్వార రెవెన్యూశాఖలో తహశీల్దార్, ఆర్‌డిఓ టైటిల్ లీడ్ అధికారులుగా నియమించారని తెలిపారు. పేదవారికి రాజకీయ నాయకులకు మధ్య నడుస్తున్న ఈ ఓ పెద్ద వ్యవహారమని వివరించారు. పేదవారికి తహశీల్దార్ దగ్గర న్యాయం జరగకపోతే ఆర్‌డిఓను ఆశ్రయిస్తున్నారు. అక్కడ న్యాయం జరగకబోతో న్యాయవాది ద్వారా సివిల్ కోర్టుకు వస్తుంటారు. ఆ అవకాశం ఈ చట్టం ద్వారా కోల్పోతున్నారని వివరించారు. ఈ చట్టం రద్దు చేయాలని తెలిపారు. మరో సారి అసెంబ్లీలో చర్చ జరగకుండా బిల్లు పాస్ చేసి ఈ చట్టం భూ కబ్జాదారులకు అనుకూలంగా జరుగుతుందన్నారు. పేద ప్రజలకు, రైతులకు, భూమి ఉన్న ప్రతి పేదవారికి న్యాయం జరగాలంటూ ఈనెల 15వతేది వరకు న్యాయవాదులు కోర్టుకు హాజరుకామని విధులు బహిష్కరించాలని మెజార్టీ న్యాయవాదులు తీర్మాణం చేసిన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పుల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రాతకోట బాస్కర్, వడ్లరామాపురం చింతలయ్య, బలరామ్‌నాయక్, లక్ష్మినారాయణ, సిద్దిక్, నాగేష్, సుబ్రమణ్యం, సుదర్శన్, హుసేన్‌మియా, రామకృష్ణ, ఆసిఫ్‌రఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు పరిశీలనకు రెండు రోజులు అవకాశం: తహశీల్దార్..



**కోసిగి, డిసెంబరు 1, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని ఓటర్లు తమ ఓటు ఉందో లేదోనని తెలుసుకునేందుకు మరో రెండు రోజుల పాటు అవకాశం కల్పించడం జరిగిందని తహశీల్దార్ రుద్రగౌడ్ తెలిపారు.. రాష్ట్ర ఎన్నికల కమీషనర్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్‌ల ఆదేశాల మేరకు ఈ నెల 2వ తేది శనివారం, అలాగే 3వ తేది ఆదివారం రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటు పరిశీలనకు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఓటు హక్కు ఉన్న ప్రతి ఓటరు వారికి దగ్గరలో ఉన్న పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి తనకున్న ఓటును తనిఖీ చేసుకోవాలని, ఒకవేళ ఓటు లేకపోతే అక్కడే ఉంటున్న బిఎల్‌ఓలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు..ప్రతి గ్రామంలో పోలింగ్ బూత్ ఉంటున్న కేంద్రంలో బూత్‌లెవల్ అధికారులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లకు అందుబాటులో ఉంటారని వివరించారు.. ఇక జనవరి 1 తేది 2024వ సంవత్సరం నాటికి 18 ఏళ్ల పూర్తి అయిన యువతీ, యువకులు, ఈ ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రంలో తమ ఓటును నమోదు చేసుకునే అవకాశం ఉంటుదన్నారు.. కావున కోసిగి మండలంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

## మిరప పంట పరిశీలన



**పెద్దకడబూరు,డిసనంబర్ 1,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన కురువ వెంకటేషులు అనేరైతు తన పొలంలో హైబ్రిడ్ సీడ్ మిరప పంటను సాగుచేశాడు.ఎమ్మిగనూరుకు చెందిన నందీశ్వర ట్రేడర్స్ డీలర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రైతు సాగుచేసిన మిరప పంటను కంపెనీ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వ్యవసాయ సాగులో రైతులు పాటించిన పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతును ఘనంగా సన్మానించి ఉచితంగా పవర్ ప ంపును అందజేశారు.పంట బాగా పండిస్తే భవిష్యత్‌లో కూడా రైతుకు అండగా ఉంటామన్నారు.

## ఓటరు నమోదుకు మరో అవకాశం

:-నేడు,రేపు స్పషల్ క్యాంపు

**పెద్దకడబూరు,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** 2024 ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 18 సం.లు నిండిన యువతీ,యువకులు తమఓటును నమోదు చేసుకునేందుకు మరో అవకాశం ప్రభుత్వం కల్పించినట్లు తహశిల్దార్ వీరేంద్రగౌడ్ శుక్రవారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల పోలింగ్ బూత్‌ల నందు బిఎల్‌ఓలు ఓటు నమోదు చేసుకుంటున్నారని ఓటుర్లగా నమోదు చేసుకోనివారు నేడు,రేపు పోలింగ్ బూత్‌లకు వెళ్ళి ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు.అలాగే ఓటరు కార్డునందు పేరు,చిరునామా.లింగము తదితర వాటికి సంబంధించి తప్పులు ఉంటే సరిచేసుకోవచ్చన్నారు.కాబట్టి ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడమే పొలంబడి ముఖ్యఉద్దేశం

**కొత్తపల్లి, డిశంబర్1,ప్రభాతవార్త :** తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడమే పొలంబడి ముఖ్యఉద్దేశమని ఆత్మకూరు వ్యవసాయ సంచాలకులు బి. ఆంజనేయ అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని నందికుంట గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విచక్షణరహితంగా క్రిమిసంహారక మందులు వాడటం తగ్గించాలని ప్రస్తుత వాతవరణా పరిస్థితులలో రసంపీల్చేపురుగుల ఉద్ధృతి నివారణకు వేపనూనె పిచికారీ చేయాలన్నారు.ప్రస్తుత రబీ సీజన్ లో పంటలు సాగుచేసిన రైతులు పంటనమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయఅధికారి మహేష్,వ్యవసాయసహాయకులు శివకృష్ణనాయక్, శేషు,ఉమామహేశ్వరి,పల్లవి,గ్రామ నాయకులు నారాయణ రెడ్డి,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

